# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- నోటీసులకు వెంటనే సమాధానాలు అందించాలి
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు

రామాయంపేట, సెప్టెంబర్ 2 (సిరి న్యూస్) మెదక్ జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగిన ఎస్ఐఆర్ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది.



2

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
సెప్టెంబర్-3-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 235
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 6







## నిబంధనలు గాలికి.. నివాసాల మధ్య ప్లాంట్ దందా

- దుమ్ము, ధూళి, శబ్ద కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి
- అవస్థ పడుతున్న చిన్నారులు, వృద్ధులు
- భారీ కాంక్రీట్ మిక్సర్ వాహనాల రాకపోకలు
- రోడ్లపై నిత్యం భయం గుప్పిట్లో పాదచారులు
- ఫిర్యాదులు చేసినా దక్కని శాశ్వత పరిష్కారం
- తెల్లాపూర్‌లో రోడ్డెక్కిన కాలనీల వాసులు
- ప్లాంట్ తరలించాలని తేనా ఆధ్వర్యంలో ధర్నా
- కదంతొక్కిన బ్లూ బ్లాక్ స్కూల్ సిబ్బంది
- ఆందోళనతో దిగొచ్చిన డీఎస్ఆ ర్ కన్‌స్ట్రక్షన్ యాజమాన్యం
- తరలిస్తామని లిఖితపూర్వక హామీ
- కలెక్టర్ కఠిన చర్యలు తీసుకుంటేనే అక్రమాలకు అడ్డుకట్ట
- గళమెత్తిన గేటెడ్ కమ్యూనిటీల ప్రజలు

3

# 'ఆర్ఎంసీ' భూతం.. ఆరోగ్యాలతో చెలగాటం

రామచంద్రపురం (సెప్టెంబర్ 2), సిరి న్యూస్: పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని అక్రమ రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ల వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని 'సిరి న్యూస్' గతంలోనే వరుస కథనాలతో ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చింది. అయినా సంబంధిత అధికారుల అలసత్వం వల్ల సమస్య ఏమాత్రం పరిష్కారం కాకపోగా, ప్రజల ప్రాణాలతో చెలగాట మాడే స్థాయికి చేరిందన్న విమర్శలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి. కాలుష్య నిబంధనల ఉల్లంఘనలపై అధికారులు నోటీసులు జారీ చేసి రెండు నెలలు గడుస్తున్నా తదుపరి చర్యలు శూన్యమయ్యాయి. సంబంధిత యంత్రాంగం నుంచి స్పష్టమైన ఫీల్డ్ లెవల్ చర్యలు కనిపించకపోవడంతో, విసిగివేసారిన కాలనీల నివాసులు చివరకు తమ హక్కులు, ప్రాణాల రక్షణ కోసం రోడ్డెక్కి నిరసన తెలపాల్సిన దుస్థితి ఏర్పడింది.





# వెయ్యి రోజుల పాలనలో '420'హామీలు

## మెదక్‌లో 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో బీఆర్ఎస్ పోరుబాట

- కాంగ్రెస్ 420 హామీలకు 'బాకీ కార్డు'!
- వెయ్యి రోజులు గడిచినా హామీల అమలేది.?
- ప్రజలకు 'బాకీ కార్డుల' పంపిణీ
- ఆరు గ్యారంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి?







2,6

# బతుకు పోరులో 'చేయూత' ఎన్నడో?





- దయనీయంగా మారేపల్లి యువతి లావణ్య పరిస్థితి
- తల్లిదండ్రులను కోల్పోయి.. ఆదరించేవారు లేక..
- దుర్భర జీవనం గడుపుతున్న అభాగ్యురాలు
- ఉండేందుకు సరైన గూడు.. గుంట భూమి లేని వైనం
- తల్లి, తండ్రి మృతితో ఒంటరిగా మారిన 27 ఏళ్ల యువతి
- తీవ్ర అనారోగ్య పరిస్థితుల కారణంగా పెళ్లికీ దూరమై..
- చిన్న టీ హోటల్ తో బతుకుపోరాటం
- పూరిగుడిసెలోనే జీవితం నెట్టుకొస్తున్న దైన్యం
- నిబంధనల సంకెళ్లలో ఒంటరి మహిళ పింఛన్
- మానవత్వంతో ఆదుకోవాలంటూ వేడుకోలు

5

కొండాపూర్, సెప్టెంబరు 2 (సిరి న్యూస్): కన్నవారిని కోల్పోయి, సమాజంలో ఎలాంటి ఆసరా లేక అనాథగా మిగిలిన ఓ అభాగ్యురాలి జీవితంపై ప్రభుత్వ చేయూత ఎప్పుడు పడుతుందా అని కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తోంది. సంగారెడ్డి జిల్లా కొండాపూ ర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది లావణ్య తీవ్రమైన కష్టాల సుడి గుండంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతోంది. తల్లి తీవ్ర అనారోగ్యంతో ఐదేళ్ల క్రితమే మృతిచెందగా, కొండంత అండగా ఉంటాడనుకున్న తండ్రి సైతం కొన్ని నెలల క్రితం కన్నుమూశాడు. దీంతో తోబుట్టువులు, బంధువుల ఆదరణ లేక పూర్తిగా ఒంటరై దిక్కుతోచని స్థితిలో బతుకు బండిని నెట్టుకొస్తోంది.